లక్ష రుద్రాక్షలతో అభిషేకం



కార్తీకమాసం సందర్భంగా ఆదివారం కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ లోని ఉమారామలింగేశ్వర స్వామికి లక్ష రుద్రాక్షలతో అభిషేకం చేశారు.
- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి)

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.33, వంకాయ రూ.35, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.30, బజ్జి మిర్చి రూ.40, కాకరకాయ రూ.23, బీరకా య రూ.38, క్యాబేజీ రూ.25, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.60, గోబి పువ్వు రూ.23, దొండకాయ రూ.37, చిక్కుడు కాయ రూ.55, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.45, క్యాప్సికం రూ.60, ఆలుగడ్డ రూ.37, కీర రూ.17, దోస కాయ రూ.28, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.22, కంద రూ.55, ఉల్లిపొరక రూ.45, ఉల్లిగడ్డ రూ.45, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.28, గుమ్మడికాయ రూ.40, నిమ్మ కాయలు రూ.50-60, మునగ కాయలు రూ.14-16, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.35, కరివేపాకు రూ.70, పర్వల్ రూ.45, పల్లి కాయ రూ.70, లోబా రూ.35, ఆ కాకరకాయ రూ.85. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు అయ్యప్ప మహాపడి పూజ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సోమవారం అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించనున్నట్టు యలమంచిలి వెంకట సుబ్రమణ్యేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30కు జరిగే పడిపూజకు అయ్యప్ప మాలధారులతో పాటు భక్తులు హాజరుకావాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ కేపీహెచ్‌బీ సెక్షన్ పరిధిలో ఫీడర్ల సర్వీసింగ్ నేపథ్యంలో సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ బొనిగాల విజయప్రకాష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఐదోఫేజ్‌లోని రోజరీ స్కూల్, గౌతం మోడల్ స్కూల్, పార్కు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు డీమార్ట్, ఎన్ఎస్ఎల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి ఉంటుంది. జీహెచ్ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలు ఏమున్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



లబ్ధిదారుడికి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

హైదర్‌నగర్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఆస్పత్రి బిల్లుల నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేస్తున్న ఇద్దరికి మంజూరైన చెక్కులను క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణీ చేశారు. కేపీహెచ్‌బీ డివిజన్‌కు చెందిన నాగేశ్వరరావుకు రూ.1.50లక్షలు, అల్లాపూర్ డివిజన్‌కు సాయిరామ్‌కి రూ.75వేలు మంజూరైనట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు.



కైతలాపూర్ బ్రిడ్జి రోడ్డు పక్కన అమ్మకానికి పెట్టిన బుట్టలు



బుట్టలు అల్లుతున్న కార్మికుడు

- నగరవాసుల్లో కనిపించని ఆసక్తి
- ఈత బుట్టలకు తగ్గుతున్న ఆదరణ
- భారంగా కుటుంబపోషణ
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న వృత్తిదారులు

పొట్టనింపని బుట్టలు



కూకట్‌పల్లి సర్కిల్ భరత్‌నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద ఈత బుట్టలు అల్లుతున్న కార్మికురాలు

బాలానగర్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): నగరంలో ఈత బుట్టలకు ఆదరణ కరువైంది. ఈత బుట్టలను అమ్మడం ద్వారా వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో చదువుకోవాల్సిన తమ పిల్లలు పరిశ్రమల్లో కూలీలుగా, సైకిల్, మెకానిక్ షాపుల్లో హెల్పర్లుగా పని చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ప్రభుత్వమే జీవనోపాధి చూపాలని వారు కోరుతున్నారు.

ఎండా కాలంలో ఈత కర్ర సేకరణ

నెల్లూరు, సూర్యాపేట, హుజూర్‌నగర్, జగ్గయ్యపేట విజయవాడ, వరంగల్, కరీంనగర్ ప్రాంతాల నుంచి ఈత మట్టలు, కర్రలను కొనుగోలు చేస్తారు. కరీంనగర్, విజయవాడ తెలంగాణ ప్రాంతాల్లో ఈత మట్టలను కోయనివ్వకపోవడంతో ఏపీలోని నెల్లూరు జిల్లా ప్రాంతాల నుంచి ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్టు కార్మికులు తెలిపారు. ఒక్కో మట్టను రూ.1000 ఆపైన కొనుగోలు చేసి తెస్తున్నారు.

తయారీ విధానం.. ధర



ఈత మట్టలపై ఉన్న ముళ్లను మొదట తొలగించి. వాటిపై ఉన్న నారను తొలగిస్తారు. అనంతరం మూడు రోజుల వరకు ఈ మట్టలను నీటిలో నాన బెడతారు. తరువాత మట్టల నుంచి పలుచని బద్దలను చీరి వాటితో అనుకున్న రీతిలో బుట్టలను అల్లుతారు. రైతులు పొలాల్లో పండించిన కూరగాయలను రైతు బజార్లకు తీసుకెళ్లేందుకు ఈత బుట్టలను ఉపయోగిస్తారు. ఒక్కో బుట్ట సైజును బట్టి రూ. 300 నుంచి రూ.4,700 వరకు విక్రయిస్తున్నారు. ఈ బుట్టలు నగర శివారు ప్రాంతాలైన సరూర్‌నగర్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, పఠాన్‌చెరు, శంకర్‌పల్లి తదితర ప్రాంతాల వారు కొనుగోలు చేస్తున్నారని కళాకారులు చెబుతున్నారు. రోజు రూ.1500 నుంచి రూ. 2000 వరకు వ్యాపారం ఉంటే ఆదివారం మాత్రం రూ. 4500 నుంచి రూ.5000 వరకు ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

కుల వృత్తి కష్టంగా మారింది

మాది ఏపీలోని నెల్లూరు జిల్లా. ఈత బుట్టలు అల్లే కులవృత్తినే నమ్ముకున్నాం. మూడు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వలసొచ్చాం. నాతో పాటు మరో 15 కుటుంబాలు నగరానికి వలసొచ్చి వివిధ ప్రాంతాల్లో బుట్టలు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్నాయి. ఈ వృత్తిని నమ్ముకున్నందుకు ఇంటిల్లిపాది కష్టపడాల్సి వస్తోంది. పోషణ భారం కరువవ్వడంతో చదువు కోవాల్సిన మా పిల్లలు కూలీ పనులకు వెళ్లాల్సి వస్తోంది.
- గోవిందు, మూసాపేట్

ప్రభుత్వం ఆదుకోవాలి

మాది మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ కొదురుమల్ల గ్రామం. ఉపాధి కోసం నగరానికి వలసొచ్చి ఈ భరత్‌నగర్ బ్రిడ్జి కింద చిన్న గుడిసె వేసుకొని ఈత బుట్టలు తయారు చేసి అమ్మి బతుకుతున్నాం. బ్రిడ్జి కింద ఉండే బతుకులు కావడంతో ఇబ్బంది పడుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈత బుట్టలు అమ్ముకొని బతుకుతున్న వారిని ఆదుకొని సహాయం అందించాలి.
- ఆంజనేయులు, భరత్‌నగర్



పచ్చి ఈత మట్టల నార తీస్తున్న దృశ్యం

పెరుగుతున్న తుంటి మార్పిడి సర్జరీలు

- సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. ఉదయ్ కృష్ణ మైనేని



హెచ్‌సీసీలో సీఎంఈ ఆన్ రివిజన్ హిప్ రిప్లేస్‌మెంట్ సదస్సులో పాల్గొన్న డాక్టర్లు

హైదరాబాద్ సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): హిప్ జాయింట్ సమస్యలతో రివిజన్ హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీలు పెరుగుతున్నాయని సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, ప్రోగ్రామ్ కోర్సు డైరెక్టర్ డా.ఉదయ్ కృష్ణ మైనేని అన్నారు. తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్, ట్విన్ సిటీస్ ఆర్థోపెడిక్ సొసైటీ ఆధ్వర్యంలో యశోద ఆస్పత్రి సహకారంతో మాదాపూర్ హెచ్ఐసీసీలో ఆదివారం సీఎంఈ ఆన్ రివిజన్ హిప్ రిప్లేస్‌మెంట్ సదస్సు నిర్వహించారు. తుంటి మార్పిడి శస్త్రచికిత్సల్లో పెరుగుతున్న ప్రాబల్యం, కోవిడ్-19 తర్వాత అధిక స్టెరాయిడ్ వాడకం, గాయాల కారణంగా ప్రభావితమైన రోగుల్లో సంభవించే సమస్యలు, వృద్ధ రోగుల్లో ఏర్పడుతున్న సవాళ్లను పరిష్కరించే విధానాలపై చర్చించారు. యశోద ఆస్పత్రిలో నిర్వహించిన లైవ్ సర్జరీలు, కాన్ఫరెన్స్‌లోని హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాపులో ఆధునాతన వైద్య పద్ధతులను ప్రదర్శించారు. యశోద ఆస్పత్రి డైరెక్టర్ పవన్ గోరుకంటి మాట్లాడుతూ ఆర్థోపెడిక్ కేర్‌ను అభివృద్ధి చేయడంపై ఆస్పత్రి ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా సుమారు 250 మంది వైద్య ప్రతినిధులు పాల్గొన్నారు.

'వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'

ఓల్డుబోయినపల్లి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ప్రజలకు సూచించారు. న్యూ రిలయన్స్ కేర్ ఫార్మసీ అండ్ క్లినిక్, టీఎక్స్ హాస్పిటల్, ఐకానిక్ ఐకేర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో బోల్డుబోయినపల్లిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులకు ఉచితంగా మందులు అందజేయడం అభినందనీయమని నిర్వాహకులు మహ్మద్ వాజీద్, మహ్మద్ ఇక్బాల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నిర్వాహకులు సమకూర్చిన ఉచిత మందులను రోగులకు అందజేశారు. కార్యక్రమంలో డా. యాసిన్ అహ్మద్, షాబాజ్ ఫయిమ్, బీఆర్ఎస్ నాయకులు కర్రెజంగయ్య, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్, స్థానికులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం

ఓల్డుబోయినపల్లి ఆర్టీసీ చివరి బస్టాపు పక్కన ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం సామూహిక సత్యనారాయణ వ్రతం, పూజల్లో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, భక్తులు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు.

దక్షిణ డిస్కంలో నెలరోజుల్లో రెండు చోట్లకు బదిలీ!

హైదరాబాద్ సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): దక్షిణ డిస్కం హెచ్ఆర్ విభాగంలో కొంతమంది ఉద్యోగులు నచ్చినోళ్లకు ఇష్టానుసారంగా పోస్టింగులిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా నెలరోజుల క్రితం ఇంజనీర్లతో పాటు పలు విభాగాల్లో ఉద్యోగులను విద్యుత్‌శాఖ భారీగా బదిలీలు చేసింది. టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న ఓ ఉద్యోగి అక్టోబరు 16 వ తేదీన మేడ్చల్ సర్కిల్‌కు బదిలీ చేయడంతో ఆ పోస్టులో చేరాడు. నెలరోజులు పూర్తి కాకముందే ఆ ఉద్యోగిని తిరిగి కార్పొరేట్ ఆఫీస్‌కు బదిలీచేసి మరో ఉద్యోగికి అక్కడ పోస్టింగ్ ఇచ్చారు. ప్రస్తుతం అక్కడకు బదిలీచేసిన ఉద్యోగి పెద్దఎత్తున పైరవీ చేయడంతోపాటు హెచ్‌ఆర్‌వింగ్‌లోని కొంతమంది అవినీతి అధికారుల అండతో ఆ పోస్టింగ్‌లో చేరినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డిస్కం ఆదేశాలు పాటిస్తూ సాధారణ బదిలీల్లో వెళ్లిన ఉద్యోగి 'నన్ను ఆ స్థానం నుంచి ఎందుకు బదిలీచేశారు' అని ఉన్నతాధికారులను అడిగినా స్పందన లేకపోవడంతో ప్లకార్డుతో కార్పొరేట్ ఆఫీస్‌లో మౌనప్రదర్శన నిర్వహించాడు. గతంలో జరిగిన సాధారణ బదిలీల్లో సైతం హెచ్ఆర్ విభాగంలోని కొంతమంది సీఎండీకి తప్పుడు నివేదికలిచ్చి అనేక అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. తమకు అడిగినంత ఇస్తే ఒకలా, లేకపోతే మరోలా నిబంధనలు మార్చి సాధారణ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలున్నాయి.

బచ్‌పన్ స్కూల్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డే



విజేతలైన విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్లు

అమీర్‌పేట, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): బచ్‌పన్ అకాడమీ హైట్స్ పబ్లిక్ స్కూల్ ఫేజ్-1,2 బ్రాంచ్‌ల ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీలోని టైటాన్ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో ఆదివారం స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఆపరేషన్ డైరెక్టర్ కోయిలకొండ శేషారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య, సెంటర్ హెడ్ సోహని ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానంగా విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొని తమ సత్తాను చాటుకున్నారు. ఇందుకు తల్లితండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని డైరెక్టర్ శేషారెడ్డి పేర్కొన్నారు. ఈ క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యానికి ఎంతో ఉపయోగపడుతాయన్నారు. డైరెక్టర్లు, సెంటర్ హెడ్, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలు విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ క్రీడాకారుల ఎంపిక



రాష్ట్రస్థాయి త్రోబాల్‌కు ఎంపికకు విచ్చేసిన క్రీడాకారులతో త్రోబాల్ అసోసియేషన్ సభ్యులు

బాలానగర్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): షేక్‌పేట నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం రాష్ట్రస్థాయి త్రోబాల్ క్రీడాకారుల ఎంపిక జరిగింది. త్రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణారాజ్‌పుత్, సెనాయ్‌చిత్ర పర్యవేక్షణలో ఈ ఎంపిక నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌కు రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. డిసెంబర్ 9న మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో జరిగే చాంపియన్ షిప్ పోటీలకు ఈఎంపిక చేపట్టినట్టు వారు తెలిపారు. అసోసియేషన్ కోశాధికారి జమీల్, కోచ్ భాస్కర్‌రెడ్డి, అరుణ్, పలు స్కూల్‌లో, కాలేజీల పీఈటీలు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత చెన్నై



రైటప్: ట్రోఫీ బహూకరిస్తున్న కిరణ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): చెరుకూరి విఠల్ స్మారక వాలీబాల్ టోర్నమెంట్‌లో చెన్నై జట్టు విజేతగా నిలిచింది. నగరంలో రెండ్రోజులుగా జరుగుతున్న ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. ఫైనల్లో చెన్నై జట్టు 25-22, 25-23తో ముంబైపై గెలిచి, ట్రోఫీ సొంతం చేసుకుంది. జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు, టీజీఎస్ఆర్టీసీ డీవీఎం జి.కిరణ్ రెడ్డి విజేత జట్టుకు ట్రోఫీ ప్రదానం చేశారు.

అయ్యప్ప పడిపూజ



కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1 కృష్ణా రెసిడెన్సీలో శనివారం రాత్రి అయ్యప్ప పడిపూజ కనుల పండువగా నిర్వహించారు. గురుస్వాములు నేదునూరి శ్యామ్ కృష్ణ, సుందరం, రాఘవులు, వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప నామస్మరణాలతో మారుమ్రోగింది. అనంత రం అయ్యప్ప మాలధారులు, భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.
- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి)

కోలాహలంగా కాపు సంఘం వనభోజనాలు



కాపు సంఘం వనభోజనాల్లో అతిథులకు సత్కారం


కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కాపు సంఘం వనభోజనాలు ఆదివారం కేపీహెచ్‌బీ భువన విజయం గ్రౌండ్‌లో కోలాహలంగా జరిగాయి. ఆల్ ఇండియా కాపు సంఘం అధ్యక్షులు ప్రభాకరరావు, కూకట్‌పల్లి జనసేన ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్, మిర్యాల రాఘవరావు, ప్రైమ్‌నైన్ వెంకటేశ్వరరావు, తోట అనిరుద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడుసుమల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రేటర్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేందుకు మనమంతా ఒకతాటిపై నిలబడాలన్నారు. సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందని వారంతా కమ్యూనిటీలో పేదలకు తమ వంతు చేయూతను ఇవ్వాలని నిర్ణయించారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిరంజీవి, పవన్ కల్యాణ్ సినిమా పాటలకు స్టెప్పులేస్తూ పిల్లలు, పెద్దలు హోరెత్తించారు. కార్యక్రమంలో అధ్యక్షులు మటేపల్లి భరత్‌కుమార్, ప్రధాన క్యాదర్శి నాగేశ్వరరావు, బళల శ్రీనివాసరావు, ఎల్. రాజా, రంగమోహన్, పున్నారావు, వలవల నాయుడు, కొల్లా శంకర్ పాల్గొన్నారు.



కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కమ్మసంఘం కార్తీకమాస వనభోజన మహోత్సవాల్లో పాల్గొన్న కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్
- బాలానగర్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి)



బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొంపల్లిలో నిర్వహించిన కార్తీక వనభోజన మహోత్సవంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి పాల్గొని సందడి చేశారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తెలంగాణ రెడ్డి సంక్షేమ సంఘం జేఏసీఅధ్యక్షుడు అప్పల రామిరెడ్డి తదితరుల పాల్గొన్నారు.
- బాలానగర్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి)



అఖిల భారత యాదవ సంఘం కార్తీక మాస వనభోజనాలు ఆదివారం కేపీహెచ్‌బీలోని గోవర్దనగిరి కొండపై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి హాజరై యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు.
- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి)



కూకట్‌పల్లి కౌండిన్య (గౌడ), సేవాసమితి (కేకేఎస్ఎస్) ఆధ్వర్యంలో కూకట్‌పల్లి చిత్తారమ్మ గుడి ప్రాంగణంలో నిర్వహించిన కార్తీకమాస వనభోజన కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ హాజరై దీపారాధన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.
- హైదర్‌నగర్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి)



వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో కూకట్‌పల్లి పాతశివాలయం వద్ద నిర్వహించిన సామూహిక ఉమామహేశ్వర వ్రతాలు, శేషాద్రినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమాలకు కార్పొరేటర్ రోజాదేవి హాజరయ్యారు. అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.
- హైదర్‌నగర్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి)

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని న్యాయపోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న దాసు సురేష్, పక్కన ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ తదితరులు

రాంనగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): అగ్రవర్ణాలకు ప్రయోజనం చేకూర్చేందుకు తీసుకున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దు కోసం న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపట్టనున్నట్లు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ తెలిపారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో ఈడబ్ల్యూఎస్ అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వం 2019లో 103వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీ, ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఈ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉద్యోగ అవకాశాలు లభించడం లేదన్నారు. ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీలు కలిసి రాజ్యాధికారం సాధిస్తేనే అగ్రవర్ణాలు చేసే కుట్రలు, కుతంత్రాలు తగ్గుతాయన్నారు. బీసీలు రాజ్యాధికారంలోకి రావడానికి తాను కృషి చేస్తానన్నారు. బీసీల కోసం రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలలో ఐక్యత లేకపోవడం వల్లనే 4 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజ్యమేలుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ బాగయ్య, బీసీ రాజ్యాధికార సమితి మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తుల కవిత, ఉపాధ్యక్షురాలు హైమావతి, కార్యదర్శి మంజులు, నాయకులు డి.కొమురయ్య, కుమారస్వామి యాదవ్, యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్, ప్రధాన కార్యదర్శి అనిల్, నగర అధ్యక్షురాలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీకమాస వనభోజనాలు



బీరంగూడ ఆర్యవైశ్య సంఘం నిర్వహించిన కార్తీక వనభోజనాల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు



వనభోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మన్నె సతీష్‌కుమార్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సభ్యులు



వనభోజనాల్లో పాల్గొన్న లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు, కమ్మసంఘం ప్రతినిధులు



శాలివాహన సంఘం కార్తీక వనభోజనాల్లో బహుమతులు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్

మియాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ నరేన్‌గార్డెన్స్‌లో కమ్మ సంఘం పటాన్ చెరువు, బీహెచ్ఇఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ వారి ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మన్నే సతీష్‌కుమార్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా వనభోజనాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కమ్మ సంఘం సభ్యులు ఐక్యతగా ఉండాలని, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు, బీహెచ్ఈఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ కమ్మ సంఘం సభ్యులు డాక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు, చంద్రమౌళి, కొల్లి వెంకటేశ్వరరావు, రావి పాపారావు, శివ కోటేశ్వరరావు, రాజా, సత్య, టీఎల్వి కుటుంబ రావు, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, దాసు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా వనభోజనాలు

మియాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మియాపూర్‌లో కమ్మసంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీకమాస వనభోజనాలు ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమానికి లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు, ఏపీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో పాటు పలువురు కమ్మసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమ్మ సంఘం సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులకు ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, వైద్యులు వీరపనేని పద్మ, రామచంద్ర, ప్రముఖ దర్శకులు పర్వతనేని రాంబాబు, పారిశ్రామికవేత్త మండవ రమేష్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, హెచ్ఎండీఏ అసిస్టెంట్ డైరెక్టర్ చక్రపాణి, హెచ్ఆర్ నిపుణులు గురుమూర్తి, మియాపూర్ కమ్మసంఘం గౌరవ అధ్యక్షుడు డిఎస్ఆర్‌కె ప్రసాద్, మియాపూర్ కమ్మ సంఘం అధ్యక్షుడు లీలాప్రసాద్, ఉపాధ్యక్షురాలు విష్ణుప్రియ, కోశాధికారి హెచ్ చౌదరి, కార్యదర్శులు రవి, సాంబయ్య, రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యఐక్య వేదిక ఆధ్వర్యంలో

మియాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ జేపీఎన్‌నగర్‌లోని విశ్వనాథగార్డెన్‌లో ఆదివారం తెలంగాణ శ్రీవాసవి ఆర్యవైశ్యఐక్య వేదిక శేరిలింగంపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం కార్తీకమాస వన భోజనాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల యోగానంద్ గుప్తా, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఐక్యతా ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, రాష్ట్ర అధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాసరావుగుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రావు గుప్తా, కోశాధికారి భవిరిచెట్టి కోటేశ్వరరావు గుప్త, మల్లేష్‌గుప్తా, సత్యనారాయణగుప్తా, వేణుగుప్తాతో పాటు పలువురు పాల్గొన్నారు.

అన్ని కులాలను గౌరవించాలి

మియాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ శాలివాహన (కుమ్మరి) సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో కార్తీకమాస వన భోజనాలు నిర్వహించారు. కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మరన్న కుండకు గౌడన్న కల్లుకు మధ్య ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేశారు. అన్ని వెనుకబడిన కులాలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు ఉరిటి వెంకట్‌రావు, ప్రసాద్, మన్నేపల్లి సాంబశివరావు, సయ్యద్‌గౌస్, అమరేందర్‌రెడ్డి, రవీందర్, కృష్ణ, శివ, ఉరిటి వసుంధర, పావని, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బీరంగూడలో..

చందానగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): బీరంగూడ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు ఆదివారం ఐలాపూర్ అయిమాతాజీ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామివ్రతం, వాసవి మాత పూజ, మహాహారతి నిర్వహించారు. అనంతరం అందరికీ తీర్థ ప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. చిన్నారులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ శ్యాంసుందర్ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ మాణిక్యం, జనరల్ సెక్రటరీ వి.నాగేశ్వరరావు, నాగసూర్యప్రకాష్, మురళి, రమణ, సుధీర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

పద్మనాయక వెలమల ఆధ్వర్యంలో

రాయదుర్గం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ భూదేవిహిల్స్ బాలకృష్ణ హైస్కూల్‌లో ఆదివారం పద్మనాయక వెలమ కార్తీకమాస వనభోజనాలు నిర్వహించారు. కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ రోజాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వెలమసంఘం నాయకులు పాల్గొన్నారు



కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

ఏడీపీ బ్రింగ్ యువర్ కిడ్స్ టు వర్క్

రాయదుర్గం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): నిత్యం కంప్యూటర్లతో కుస్తీపట్టే ఉద్యోగులతో ఉండే కార్యాలయం ఆదివారం ఉదయం 1800 మంది చిన్నారులు, వారి కుటుంబ సభ్యుల రాకతో కోలహాలంగా మారింది. నానక్‌రాంగూడలోని ఏడీపీ కార్యాలయంలో బ్రింగ్ యువర్ కిడ్స్ టు వర్క్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏడీపీ 25వ వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగులు తమ కార్యాలయంలో చేసే వర్క్‌స్టేషన్ పనితీరు, వాతావరణం వంటి అంశాలను తమ ఉద్యోగుల కుటుంబ సభ్యులు, వారి పిల్లలు తెలుసుకోవాలని కార్యాలయానికి ఆహ్వానించామని ఏడీపీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ వేములపల్లి తెలిపారు. 25 ఏళ్ల ప్రయాణంలో అనేక మైళ్లరాళ్లను దాటుతూ అంకిత భావం కలిగిన ఉద్యోగులను కుటుంబ సభ్యులుగా చేసుకుని ముందుకెళ్తనమన్నారు.



రుద్రహోమంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా రుద్రహోమం

రాయదుర్గం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో కార్తీకమాస ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రుద్రహోమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ధర్మగారి రవీందర్‌రెడ్డి కమిటీ సభ్యుడు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమైంది. శైవగమ పండితులచే నిర్వహించిన రుద్రహోమంలో 21 ద్రవాలతో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.



శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉచిత వైద్య శిబిరం

చందానగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ సురభికాలనీ అవేటి మనోహర్ సురభి కళామందిరంలో మెడికవర్ హాస్పటల్ సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం



శేఖర్

రాయదుర్గం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులను చూసేందుకు వచ్చి తిరిగి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మహేష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గాజులరామారంలో బంధువుల వద్ద ఉంటూ అక్కడే ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శేఖర్(16) నానక్‌రాంగూడ బౌల్డర్‌హిల్స్‌లో వాచ్‌మన్‌గా పనిచేసే తన తల్లిదండ్రుల దగ్గరకు ఈ నెల 5న ఉదయం వచ్చాడు. అనంతరం తాను తిరిగి గాజులరామారం వెళ్తున్నానని చెప్పి బయలు దేరాడు. సాయంత్రం శేఖర్‌కు తండ్రి ఫోన్‌చేయ్యగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో కంగారుపడిన శేఖర్ తల్లిదండ్రులు చుట్టుపక్కల అంతా వెతికారు. ఎక్కడ వెతికిన ఆచూకీ తెలియలేదు. రాత్రి 8 గంటలకు శేఖర్ ఫోన్‌కు కాల్ చేయగా శేఖర్ ఫ్రెండ్ దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి దగ్గర తనకు ఫోన్ ఇచ్చి వెళ్లిపోయాడని, తాను మాదాపూర్ పోలీసులకు ఫోన్ అప్పగిస్తున్నట్లు తెలిపాడు. దీంతో శేఖర్ తండ్రి అదేరోజు అర్ధరాత్రి గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు మాదాపూర్ పీఎస్‌లో శేఖర్ ఫోన్ స్వాధీనం చేసుకున్నాడు. ఫోన్‌లో శేఖర్ తన ఫ్రెండ్‌తో చాటింగ్ చేసినట్లు గుర్తించారు. వైజాగ్ ఎలా వెళ్లాలి, తనకు మూడు జతల బట్టలు కావాలని చాటింగ్ చేశాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పెరుగుతున్న తుంటి మార్పిడి సర్జరీలు

● సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. ఉదయ్ కృష్ణ మైనేని

హైదరాబాద్ సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): హిప్ జాయింట్ సమస్యలతో రివిజన్ హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీలు పెరుగుతున్నాయని సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, ప్రోగ్రామ్ కోర్సు డైరెక్టర్ డా.ఉదయ్ కృష్ణ మైనేని అన్నారు. తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్, ట్విన్ సిటీస్ ఆర్థోపెడిక్ సొసైటీ ఆధ్వర్యంలో యశోద ఆస్పత్రి సహకారంతో మాదాపూర్ హెచ్ఐసీసీలో ఆదివారం సీఎంఈ ఆన్ రివిజన్ హిప్ రిప్లేస్‌మెంట్ సదస్సు నిర్వహించారు. తుంటి మార్పిడి శస్త్రచికిత్సల్లో పెరుగుతున్న ప్రాబల్యం, కోవిడ్-19 తర్వాత అధిక స్టెరాయిడ్ వాడకం, గాయాల కారణంగా ప్రభావితమైన రోగుల్లో సంభవించే సమస్యలు, వృద్ధ రోగుల్లో ఏర్పడుతున్న సవాళ్లను పరిష్కరించే విధానాలపై చర్చించారు. యశోద ఆస్పత్రిలో నిర్వహించిన లైవ్ సర్జరీలు, కాన్ఫరెన్స్‌లోని హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాపులో ఆధునాతన వైద్య పద్ధతులను ప్రదర్శించారు. యశోద ఆస్పత్రి డైరెక్టర్ పవన్ గోరుకంటి మాట్లాడుతూ ఆర్థోపెడిక్ కేర్‌ను అభివృద్ధి చేయడంపై ఆస్పత్రి ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. ఈ సందస్సులో దేశవ్యాప్తంగా సుమారు 250 మంది వైద్య ప్రతినిధులు పాల్గొన్నారు.



రివిజన్ హిప్ రిప్లేస్‌మెంట్ సదస్సులో జ్యోతి వెలిగిస్తున్న డాక్టర్లు

ఆదర్శ వియ్యంకురాళ్లు..
ఉస్మానియాకు పార్థివదేహాల వీలునామా

● సంస్మరణ సభలో కొనియాడిన పలువురు వక్తలు

రాయదుర్గం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇద్దరూ వియ్యపురాళ్లు.. పాతికేళ్లు ఒకే ఇంటిలో కలిసి జీవించారు. ఐదు రోజుల వ్యవధిలో మరణించారు. వైద్యవిద్యార్థుల పరిశోధన కోసం తమ దేహాలు ఉపయోగపడాలనే సంకల్పంతో బతికుండగానే ఇద్దరూ తమ భౌతిక కాయాలను ఉస్మానియా మెడికల్ కాలేజీకి వీలునామా రాశారు. ఖాజాగూడలో నివాసమున్న ఈడ్పుగంటి వెంకటరత్నమ్మ(92), వంకినేని హైమావతి(78) వియ్యపురాళ్లు. వీరిద్దరూ 25 ఏళ్లపాటు ఒకే ఇంటిలో కలిసి జీవించారు. ఈనెల 5న వెంకటరత్నమ్మ మరణించారు. తన మరణానంతరం పార్థివదేహాన్ని వైద్యవిద్యార్థులకు అనాటమీ కోసం ఉస్మానియా మెడికల్ కళాశాలకు అప్పగించాలని వీలునామా రాశారు. ఆ ప్రకారమే వెంకటరత్నమ్మ పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అప్పగించారు. ఆమె బాటలోనే హైమావతి కూడా వీలునామా రాశారు. వెంకటరత్నమ్మ మరణించిన ఐదు రోజుల తర్వాత హైమావతి మరణించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె పార్థివదేహాన్ని ఉస్మానియా మెడికల్ కాలేజీకి అందజేశారు. ఖాజాగూడలో ఆదివారం నిర్వహించిన వీరిద్దరి సంస్మరణ సభకు రాష్ట్ర వైద్య విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎన్.వాణి హాజరై నివాళులర్పించారు. రిటైర్డ్ ఐఏఎస్ వై. జయంతీరావు, ఉస్మానియా డెంటల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ జయకుమార్, ఆధ్యాత్మిక వక్త బ్రహ్మశ్రీ దయానందస్వామిజీ, పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ప్రమోటర్ సురేష్‌బాబు, ఐజేయూ కార్యదర్శి సత్యనారాయణ, రమాదేవితో పాటు వారి కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. ఇద్దరి స్నేహాన్ని, ఆదర్శాన్ని కొనియాడారు.



మట్లాడుతున్న రాష్ట్ర వైద్యవిద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎన్.వాణి

ఉర్రూతలూగించిన 'ఇండియన్ నేవీ బ్యాండ్'

అల్వాల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని శరత్ సీటీ మాల్ (కొండాపూర్)లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఇండియన్ నేవీ బ్యాండ్ వీనుల విందుగా సాగింది. ఈస్టర్న్ నేవల్ కమాండ్ (విశాఖపట్నం)కు చెందిన మొత్తం 39 మంది వాయిద్య కళాకారులు వివిధ వాయిద్య పరికరాలతో పాటు సంప్రదాయ మృదంగం తబలా, ఫ్లూట్ వంటి పరికరాలను వినియోగించి తెలుగు, వెస్టర్న్ సంగీతాలతో చిరస్మరణీయమైన మెలోడీలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధంలో భారత నావికదళం సాధించిన విజయాన్ని పురస్కరించుకొని నగరంలో గత కొన్ని రోజులుగా ప్రత్యేకంగా నేవీ బ్యాండ్‌ను నిర్వహిస్తున్నారు. వందేమాతరం, స్లమ్ డాగ్ సినిమాలోని జయహో, వీర జవాన్లకు నివాళులర్పించే 'ఆయే మేరే వతన్ కే లోగో' గీతాలను వినిపించి ఆకట్టుకున్నారు.



నేవీ బ్యాండ్‌ను ప్రదర్శిస్తున్న వాయిద్య కళాకారులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 11 నుంచి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ భాస్కర్ తెలిపారు. గచ్చిబౌలి, జేవీ కాలనీలో విద్యుత్ ఉండదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

కిమ్స్ ఆస్పత్రిలో పీడియాట్రిక్ వారియర్స్‌డే

గచ్చిబౌలి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): వివిధ జబ్బుల బారినపడిన చిన్నారులు ఐసీయూ వరకు వెళ్లిన వారికి సకల సేవలు అందించి సురక్షితంగా బయటకు తీసుకువచ్చిన వైద్యులు నిజంగా ధన్యులని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ వైద్యులను అభినందించారు. కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్ సెంటర్‌లో పీడియాట్రిక్ వారియర్స్‌డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కేటీఆర్ హాజరై వివిధ జబ్బులతో బాధపడి ఐసీయూ వరకు వెళ్లి వచ్చిన చిన్నారులను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. కిమ్స్‌ఆస్పత్రి డైరెక్టర్ భాస్కర్ రావు ఆరు ఏళ్ల క్రితం పీడియాట్రిక్ క్యూర్ ఫౌండేషన్ స్థాపించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహరాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి అనేక రుగ్మతలతో బాధపడుతు జన్మించిన చిన్నారులకు హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రి సేవలు అందించింది. అలాంటి వారు నేడు క్షేమంగా తల్లిదండ్రులతో కలిసి ఉండటం అభినందనీయమన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ నా దగ్గర డబ్బులు లేవని ఆదుకోవాలని తనకు ఫోన్ చేయడం జరిగిందని అప్పుడు తాను ఆస్పత్రి యాజమాన్యానికి ఓ ఫోన్‌కాల్ చేస్తే వారు ఎటువంటి ఫీజు తీసుకోకుండా వైద్యసేవలు అందించారని గుర్తు చేశారు. రాబోయే కాలంలో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైద్యులు రాజేశ్వరరావు, లక్ష్మారెడ్డి, అభినయ్ పాల్గొన్నారు.

దక్షిణ డిస్కంలో నెలరోజుల్లో రెండు చోట్లకు బదిలీ!

● హెచ్‌ఆర్ విభాగంలో చక్రం తిప్పిన ఓ ఉద్యోగి

హైదరాబాద్ సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): దక్షిణ డిస్కం హెచ్‌ఆర్ విభాగంలో కొంతమంది ఉద్యోగులు నచ్చినోళ్లకు ఇష్టానుసారంగా పోస్టింగులిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా నెలరోజుల క్రితం ఇంజనీర్లతో పాటు పలు విభాగాల్లో ఉద్యోగులను విద్యుత్‌శాఖ భారీగా బదిలీలు చేసింది. టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న ఓ ఉద్యోగి అక్టోబరు 16 వ తేదీన మేడ్చల్ సర్కిల్‌కు బదిలీ చేయడంతో ఆ పోస్టులో చేరాడు. నెలరోజులు పూర్తికాకముందే ఆ ఉద్యోగిని తిరిగి కార్పొరేట్ ఆఫీస్‌కు బదిలీచేసి మరో ఉద్యోగికి అక్కడ పోస్టింగ్ ఇచ్చారు. ప్రస్తుతం అక్కడకు బదిలీచేసిన ఉద్యోగి పెద్దఎత్తున పైరవీ చేయడంతోపాటు హెచ్‌ఆర్ వింగ్‌లోని కొంతమంది అవినీతి అధికారుల అండతో ఆ పోస్టింగ్‌లో చేరినట్లు విమర్శలు వస్తున్నాయి. డిస్కం ఆదేశాలు పాటిస్తూ సాధారణ బదిలీల్లో వెళ్లిన ఉద్యోగి 'నన్ను ఆ స్థానం నుంచి ఎందుకు బదిలీ చేశారు' అని ఉన్నతాధికారులను అడిగినా స్పందన లేకపోవడంతో ప్లకార్డుతో కార్పొరేట్ ఆఫీస్‌లో మౌనప్రదర్శన నిర్వహించాడు. గతంలో జరిగిన సాధారణ బదిలీల్లో సైతం హెచ్‌ఆర్ విభాగంలోని కొంతమంది సీఎండీకి తప్పుడు నివేదికలిచ్చి అనేక అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. నిబంధనలు మార్చి సాధారణ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలున్నాయి.

స్వెటర్లకు పెరుగుతున్న గిరాకీ

● రహదారుల పక్కన విక్రయాలు

గచ్చిబౌలి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రోజురోజుకు చలి పెరుగుతోంది. దీని ప్రభావం నగర శివారులోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కూడా తీవ్రంగా ఉంది. ప్రజలు చలి నుంచి తమను తాము కాపాడుకునేందుకు ఎక్కువగా నూలు వస్త్రాలపై ఆసక్తి చూపిస్తున్నారు. చలి పెరగడంతో శేరిలింగంపల్లి, చందానగర్, గచ్చిబౌలి, మియాపూర్ ప్రాంతాల్లో స్వెటర్స్ దుప్పట్లు, క్యాప్‌లు విక్రయించే దుకాణాలు ఏర్పాటు చేశారు. ప్రజల అభిరుచి మేరకు అన్ని రకాల వస్త్రాలను విక్రయిస్తున్నారు.

చిన్నారుల నుంచి వృద్ధుల వరకు

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు వివిధ డిజైన్లతో స్టాల్స్‌లో నూలు వస్త్రాలు అందుబాటులో ఉంచారు. రోడ్డు పక్కన వీరు ఎక్కువగా అమ్మకాలు చేస్తున్నారు. మూడు రోజులుగా చలి ఎక్కువ కావడంతో వ్యాపారం కూడా పెరిగిందని వ్యాపారులు అంటున్నారు. రూ.50 నుంచి రూ.1500 వరకు వివిధ రకాల నూలు వస్త్రాలు తమ వద్ద లభిస్తాయని వ్యాపారులు తెలిపారు. చిన్నపిల్లలకు కాళ్లకు, తలకు ధరించే టోపీలు, మహిళల కోసం ప్రత్యేకంగా స్వేటర్లు, అన్నిరకాల రంగులు, సైజుల్లో ఇక్కడ లభిస్తున్నాయి.

రాజస్తాన్, హరియణాకు చెందిన వ్యాపారులు ప్రతి చలికాలంలో మూడు నెలల పాటు వ్యాపారం చేస్తారు. నవంబరు మొదటి వారంలో సరుకుతో తరలివస్తారు. రోడ్డు పక్కన వివిధ ప్రాంతాల్లో ఈ స్టాల్స్ ఏర్పాటు చేసి అక్కడే నివాసం ఉంటారు. మూడు నెలల వ్యాపారం చేసి జనవరి చివరి వారంలో తిరిగి తమ స్వస్థలాలకు వెళ్తారు.



స్వెటర్లను కొనుగోలు చేస్తున్న ప్రజలు, మార్కెట్‌లో వివిధ రకాల క్యాప్‌లు

30 ఏళ్లుగా వ్యాపారం చేస్తున్నా



మాది హరియాణ పక్కనే ఉన్న పుతిలి గ్రామం. 30 ఏళ్లుగా ఈ వ్యాపారం చేస్తున్నాను. విక్రయాలు అవగానే మా గ్రామానికి వెళ్లి వ్యవసాయం చేస్తాం. నాకు ఐదుగురు సంతానం. 60 ఏళ్ల వయస్సులో కూడా వ్యాపారం చేస్తున్నాను.

-దుర్గాజీ, హరియాణ

హోల్‌సేల్‌గా కొనుగోలు చేస్తాం



మా గ్రామ సమీపంలో ఉలెన్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. అక్కడ హోల్‌సేల్‌గా కొనుగోలు చేసి ఇక్కడకు తీసుకువచ్చి రిటైల్‌గా విక్రయిస్తాం. అంతంతమాత్రంగానే వ్యాపారం సాగుతుంది. రోడ్డుపై విక్రయిస్తామని తక్కువ ధరలకు అడుగుతారు.

-రాధేశ్యాం, వ్యాపారి

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



స్పీడ్ బ్రేకర్లు లేని రోడ్డు

గాజులరామారం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని దేవేందనగర్ నుంచి గాజులరామారం గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు మూల మలుపు వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇక్కడే శ్మశానవాటిక, ఈ రోడ్డు గుండానే గాజులరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో గతంలో ఇక్కడ వాహనదారుడు మద్యం మత్తులో వాహనాన్ని వేగంగా నడిపి ఓ వ్యక్తిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రెండు రోజులు హడావుడి చేసిన అధికారులు వాహనదారులు, రోడ్డు భద్రతపై చర్యలు తీసుకుంటామని స్థానికులకు తెలిపారు. కానీ ఇప్పటి వరకు రోడ్డుపై ఎలాంటి స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని దేవేందర్‌నగర్ పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలి



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): పేద ప్రజలను ఆదుకోవడానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలని మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ సూరారంకాలనీ లూయిట్ బ్రెయిలీ భవనంలో కేకేరెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాలను పేదలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి, ధనలక్ష్మీ, మనుష, సంఘం సభ్యులు అంజయ్యగౌడ్, నరేందర్ రెడ్డి, యాదయ్య, శేఖర్‌గౌడ్, రాజ్‌కుమార్, ఆంజనేయులు, దేవి, శిరీషా, ప్రవళిక పాల్గొన్నారు.

ఆదర్శనగర్‌లో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్ ఆదర్శనగర్ కమ్యూనిటీ హాల్‌లో మెడివిజన్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో చుట్టుపక్కల కాలనీలు, స్థానికులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి అవసరమైన మందులను ఆసుపత్రి వైద్యులు అందచేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.శంకరయ్య మాట్లాడుతూ కాలనీలు, బస్తీల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కాలనీల నాయకులు పాల్గొన్నారు.

వీవర్ సెక్షన్ కాలనీలో రోడ్లు నిర్మించాలి



కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన వీవర్ సెక్షన్ హనుమాన్ కాలనీ వాసులు

దుండిగల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందుంటానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపల్, గ్రామం వీవర్ సెక్షన్ హనుమాన్ కాలనీవాసులు రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, హన్మంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన ఆయన అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, రోడ్డులను నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ జాయింట్ సెక్రటరీ పోలీస్ జీవేందర్‌రెడ్డి, బెంబిడి మల్లారెడ్డి, సురేష్‌బాబు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా కమ్మ సేవా సంఘం వన భోజనాలు



వన భోజనాల్లో కమ్మ సేవా సంఘం సభ్యులు

దుండిగల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్‌పల్లిలో కమ్మ సేవా ఫంక్షన్‌హాల్ వద్ద వనభోజన కార్యక్రమం జరిగింది. ఆరువేలమంది కమ్మ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు. కమ్మ సేవాసమితి కుత్బుల్లాపూర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్, సినీ హీరో మాదాల రవి చంద్, కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్, కార్యదర్శి బొబ్బా రంగారావులతో పాటు అనేకమంది కమ్మ సేవా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఊరుకునేది లేదు: బీజేపీ

నిజాంపేట్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నంబరు 453లో ఎలాంటి అప్రోచ్ రోడ్డు లేదు. గత ప్రభుత్వ అండదండలతో ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కు మున్సిపల్ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన హెచ్‌ఎండీఏ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై గతంలోనే బీజేపీ చేసిన ఫిర్యాదు మేరకు హెచ్‌ఎండీఏ స్పందించి రెవెన్యూ అధికారులకు లెటర్ పంపించారన్నారు. కానీ వారు స్పందించకపోగా, ప్రశ్నించినందుకు మాపై అక్రమ కేసులు బనాయించారని కమిషనర్‌కు వివరించారు. ఆకృతి కన్‌స్ట్రక్షన్ అప్రోచ్‌రోడ్డు లేకుండానే అక్రమ అనుమతులు పొందడంపై, అనుమతులకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని, మా పోరాటాన్ని ఎవరూ ఆపలేరని ఈ సందర్భంగా ఆకుల సతీష్ హెచ్చరించారు.

ద్వారకానగర్ బస్తీ దవాఖానాకు సుస్తీ

- సమయానికి రాని వైద్యులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- అవస్థలు పడుతున్న రోగులు

కుత్బుల్లాపూర్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): బస్తీలలోని పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం అవసరమైన ప్రాంతాల్లో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసింది. అయితే ఉన్నతాధికారులు అన్ని బస్తీల్లో వైద్య సేవలందుతున్నాయని చెబుతున్నారు. కానీ ఆ దిశగా ప్రజలకు సేవలు అందడంలేదు. ఇందుకు కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని బస్తీ దవాఖానాను ఉదాహరణగా తీసుకోవచ్చు. ప్రధానంగా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి, ద్వారకానగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బస్తీ దవాఖానాను ఏర్పాటు చేశారు. ప్రజలకు, అధికారులు, సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. ఇక్కడ ద్వారకానగర్, గణేష్‌నగర్, మాణిక్యనగర్, మధుసూదన్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాలకు చెందిన సుమారుగా 9692 మందికి వైద్యసేవలదించేందుకు వైద్య సామాగ్రిని అందుబాటులో ఉంచారు. ఈ దవాఖానలో ఒక వైద్యురాలితోపాటు స్టాఫ్ నర్స్, సపోర్టింగ్ స్టాఫ్, ఏఎన్ఎం విధులు నిర్వహించాలి. మొదట్లో ఇక్కడ అన్నిరకాల రోగాలకు చికిత్సలను అందించారు. కానీ కొంతకాలంగా సరైన వైద్య సేవలు అందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



ద్వారకానగర్‌లోని బస్తీ దవాఖాన భవనం



ఉదయం 11గంటలకు ఖాళీగా దర్శనమిస్తున్న డాక్టర్ గది

సమయపాలన ఏది..

సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు; ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యసేవలు అందించాలి. కానీ ఇక్కడి అధికారులు, సిబ్బంది ఎవరూ సమయ పాలన పాటించడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వైద్యం కోసం వస్తే దవాఖానా తెరిచి ఉంటుందని, కానీ సమయానికి వైద్యులెవరూ రాకపోవడంతో వెళ్లిపోతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. వచ్చిన సపోర్టింగ్ స్టాఫ్‌ను ప్రశ్నిస్తే దుర్భాషలాడుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ద్వారకానగర్ బస్తీ దవాఖానాలో వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత కాలనీల వాసులు వేడుకుంటున్నారు.

చర్యలు తీసుకుంటాం..

ఈ విషయంపై మేడ్చల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రఘునాథస్వామిని వివరణ కోరగా ఇటీవల సెలెక్షన్స్‌లో ఉద్యోగాలు వచ్చిన వారుంటే రాకపోవచ్చు, పూర్తి వివరాలు తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.



వైద్యశాలకు సంబంధించిన సమయ పాలన బోర్డు

డిజిటల్ మీడియా ప్రీమియర్ లీగ్ జెర్సీ ఆవిష్కరణ

- హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి హరీష్‌రావు

యూసుఫ్‌గూడ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ పోలీస్‌లైన్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన డిజిటల్ మీడియా ప్రీమియర్ లీగ్ జెర్సీ ఆవిష్కరణలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని, క్రీడల ద్వారా యువత ఆరోగ్యంగా ఉంటారన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం స్పోర్ట్స్ యూనివర్శిటీని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. నేటి తరానికి క్రీడలు, వ్యాయామం ఎంతో ముఖ్యమని, వాటికోసం రోజులో కనీసం కొంత సమయం కేటాయించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు బ్యాట్, బాల్ పట్టుకుని సందడి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, పైడి రాకేష్‌రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, లీగ్ నిర్వాహకుడు వినయ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి హరీష్‌రావు

నెలరోజుల్లో రెండు చోట్లకు బదిలీ!

హైదరాబాద్ సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): దక్షిణ డిస్కం హెచ్‌ఆర్ విభాగంలో కొంతమంది ఉద్యోగులు నచ్చినోళ్లకు ఇష్టానుసారంగా పోస్టింగులిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా నెలరోజుల క్రితం ఇంజనీర్లతో పాటు పలు విభాగాల్లో ఉద్యోగులను విద్యుత్‌శాఖ భారీగా బదిలీలు చేసింది. టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న ఓ ఉద్యోగి అక్టోబరు 16 వ తేదీన మేడ్చల్ సర్కిల్‌కు బదిలీ చేయడంతో ఆ పోస్టులో చేరాడు. నెలరోజులు పూర్తికాకముందే అ ఉద్యోగిని తిరిగి కార్పొరేట్ ఆఫీస్‌కు బదిలీచేసి మరో ఉద్యోగికి అక్కడ పోస్టింగ్ ఇచ్చారు. ప్రస్తుతం అక్కడకు బదిలీచేసిన ఉద్యోగి పెద్దఎత్తున పైరవీ చేయడంతోపాటు హెచ్‌ఆర్‌వింగ్‌లోని కొంతమంది అవినీతి అధికారుల అండతో ఆ పోస్టింగ్‌లో చేరినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డిస్కం ఆదేశాలు పాటిస్తూ సాధారణ బదిలీల్లో వెళ్లిన ఉద్యోగి 'నన్ను ఆ స్థానం నుంచి ఎందుకు బదిలీచేశారు' అని ఉన్నతాధికారులను అడిగినా స్పందన లేకపోవడంతో ప్లకార్డుతో కార్పొరేట్ ఆఫీస్‌లో మౌనప్రదర్శన నిర్వహించాడు. గతంలో జరిగిన సాధారణ బదిలీల్లో సైతం హెచ్‌ఆర్ విభాగంలోని కొంతమంది సీఎండీకి తప్పుడు నివేదికలిచ్చి అనేక అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. తమకు అడిగినంత ఇస్తే ఒకలా, లేకపోతే మరోలా నిబంధనలు మార్చి సాధారణ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలున్నాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : గాజులరామారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు 11కేవీ మెట్టుకానిగూడ, ఉషోదయ ఫీడర్లలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు ఏఈ చైతన్య భార్గవ్ ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు శ్రీవెన్ ఎన్‌క్లేవ్, ఒక్షిత ఎన్‌క్లేవ్, దేవభూమిబస్తీ, ఆదర్శనగర్, మెట్టుకానిగూడల్లో, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు క్రిష్ణమహాలక్ష్మీనగర్, పెద్దమ్మనగర్, శారదకాలనీ, ఎలిగేన్స్ అపార్ట్‌మెంట్స్‌లలో విద్యుత్‌ను నిలిపివేస్తునట్లు తెలిపారు.

డివిజన్‌లో చెత్తను తొలగించాలని వినతి



రహదారిపై పేరుకుపోయిన చెత్త

పేట్‌బషీరాబాద్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లమే కాకుండా, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. డివిజన్‌లోని రాఘవేంద్రకాలనీ నుంచి రుక్మిణీ ఎస్టేట్‌లోని దేవాయాలనికి వెళ్లే దారి పక్కనే చెత్త పేరుకుపోయి పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తూ అటుగా వెళ్తున్న జనంపై కుక్కలు వెంటపడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు చెత్తను తీసివేయాలని స్థానికులు కోరుతున్నారు.

రక్షణ కల్పించాలని మానవ హక్కుల కమిషన్‌కు వినతి

దుండిగల్, నవంబరు24(ఆంధ్రజ్యోతి): ఆస్తుల కోసం కన్న కొడుకులు వేధింపులకు గురిచేస్తున్నారని, మూడుసార్లు హత్యాయత్నం చేశారని దుండిగల్ గ్రామానికి చెందిన కొత్తకోట శంకరయ్య(94) హెచ్‌ఆర్‌సీఐ మేడ్చల్ మల్కాజిగిరి ఉమెన్స్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్ దారా మౌనికకు వినతిపత్రం అందించారు. మా కుమారులు కె.మల్లేష్, కె.నాగేష్‌లు మాకు కనీస అవసరాలను కూడా తీర్చకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు చెప్పారు. తప్పకుండా వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారని శంకరయ్య తెలిపారు.



హెచ్‌ఆర్‌సీఐ మేడ్చల్ ఉమెన్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్‌కు వినతిపత్రం అందిస్తున్న శంకరయ్య

పెరుగుతున్న తుంటి మార్పిడి సర్జరీలు

- సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. ఉదయ్ కృష్ణ మైనేని

హైదరాబాద్ సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): హిప్ జాయింట్ సమస్యలతో రివిజన్ హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీలు పెరుగుతున్నాయని సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, ప్రోగ్రామ్ కోర్సు డైరెక్టర్ డా.ఉదయ్ కృష్ణ మైనేని అన్నారు. తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్, ట్విన్ సిటీస్ ఆర్థోపెడిక్ సొసైటీ ఆధ్వర్యంలో యశోద ఆస్పత్రి సహకారంతో మాదాపూర్ హెచ్ఐసీసీలో ఆదివారం సీఎంఈ ఆన్ రివిజన్ హిప్ రిప్లేస్‌మెంట్ సదస్సు నిర్వహించారు. తుంటి మార్పిడి శస్త్రచికిత్సల్లో పెరుగుతున్న ప్రాబల్యం, కొవిడ్-19 తర్వాత అధిక స్టెరాయిడ్ వాడకం, గాయాల కారణంగా ప్రభావితమైన రోగుల్లో సంభవించే సమస్యలు, వృద్ధ రోగుల్లో ఏర్పడుతున్న సవాళ్లను పరిష్కరించే విధానాలపై చర్చించారు. యశోద ఆస్పత్రిలో నిర్వహించిన లైవ్ సర్జరీలు, కాన్ఫరెన్స్‌లోని హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌లో ఆధునాతన వైద్య పద్ధతులను ప్రదర్శించారు. యశోద ఆస్పత్రి డైరెక్టర్ పవన్ గోరుకంటి మాట్లాడుతూ ఆర్థోపెడిక్ కేర్‌ను అభివృద్ధి చేయడంపై ఆస్పత్రి ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. ఈ సందస్సులో దేశవ్యాప్తంగా సుమారు 250 మంది వైద్య ప్రతినిధులు పాల్గొన్నారు.



హెచ్ఐసీసీలో సీఎంఈ ఆన్ రివిజన్ హిప్ రిప్లేస్‌మెంట్ సదస్సులో పాల్గొన్న డాక్టర్లు

2 నుంచి మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్-2 మాక్ టెస్టులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-2 పరీక్ష రాసే మైనార్టీ అభ్యర్థులకు డిసెంబరు 2, 3, 9, 10 తేదీల్లో రెండు ఫ్రీఫుల్ లెంగ్త్ మాక్ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పరీక్షలుంటాయని జిల్లామైనార్టీ సంక్షేమశాఖ అధికారి మహ్మద్ ఇలియాస్ తెలిపారు. ఆసక్తిగలవారు ఈనెల 29 వరకు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు గన్‌ఫౌండ్రీలోని జామియా నిజామియా కాంప్లెక్స్‌లో సంప్రదించాలి.040-23236112కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

వాలీబాల్ విజేత చెన్నై

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): చెరుకూరి విఠల్ స్మారక వాలీబాల్ టోర్నమెంట్‌లో చెన్నై జట్టు విజేతగా నిలిచింది. రెండ్రోజులుగా జరుగుతున్న ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. ఫైనల్లో చెన్నై జట్టు 25-22, 25-23తో ముంబైపై గెలిచి, ట్రోఫీ సొంతం చేసుకుంది. జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు, టీజీఎస్ఆర్టీసీ డీవీఎం జి.కిరణ్ రెడ్డి విజేత జట్టుకు ట్రోఫీ ప్రదానం చేశారు.



ట్రోఫీ బహుకరిస్తున్న కిరణ్

రోడ్డుపైనే చెట్ల కొమ్మలు.. తప్పని తిప్పలు



చాణక్య స్కూల్ రోడ్డు పక్కన కొట్టి పడేసిన చెట్టు కొమ్మలు

కుత్బుల్లాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ ప్రసూననగర్ ప్రధాన రహదారిలో విద్యుత్ తీగలకు చెట్టు కొమ్మలు తాకుతున్నాయని విద్యుత్ అధికారులు కొట్టి అక్కడే వదిలేశారు. వాహనదారులు ఆ దారి నుంచి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు మున్సిపల్ అధికారులను సమన్వయం చేసుకుని కొమ్మలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అరోరా ఫార్మా కార్మికుడు మృతి

జీడిమెట్ల, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని అరోరా ఫార్మాస్యూటికల్స్‌లో ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డ ఓ కార్మికుడు చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. సూరారంకాలనీ జీవనజ్యోతినగర్‌కు చెందిన బలరాం అరోరాలో కార్మికునిగా పనిచేస్తున్నాడు. మూడు రోజుల క్రితం కంపెనీలో రియాక్టర్ పేలి ఓ కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతున్న బలరాం శనివారంరాత్రి మృతి చెందినట్టు సూరారం పోలీస్‌స్టేషన్ సీఐ భరత్‌కుమార్ తెలిపారు.

భారీ వాహనం ఢీకొని మహిళ మృతి

జీడిమెట్ల, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): స్కూటిపై వెళ్తున్న భార్యాభర్తలను వెనుకనుంచి వేగంగా వచ్చిన భారీ వాహనం ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధి పైప్‌లైన్ రోడ్డులో జరిగింది. సూరారం రాజీవ్‌గాంధీనగర్ ప్రాంతంలోని మోడీ ఎలిగెన్స్ అపార్టుమెంట్‌లో నివాసముంటున్న కె.నాగరాజు, సిప్రారాణి త్రిపాఠీ(28)లు ఈ నెల 23న రాత్రి సుచిత్రా వద్ద షాపింగ్‌కు స్కూటీపై వెళ్తున్నారు. రంగాభుజంగా థియేటర్ వద్దకు రాగానే భారీ వాహనం వీరి స్కూటీని వెనుక నుంచి ఢీకొట్టడంతో భార్య కిందపడగా, ఆమె తలపై వాహనం టైరు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దు కోసం న్యాయపోరాటం

- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్

రాంనగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): అగ్రవర్ణాలకు ప్రయోజనం చేకూర్చేందుకు తీసుకున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దు కోసం న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపట్టనున్నట్లు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ తెలిపారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో ఈడబ్ల్యూఎస్ అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వం 2019లో 103వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఈ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉద్యోగ అవకాశాలు లభించడం లేదన్నారు. ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీలు కలిసి రాజ్యాధికారం సాధిస్తేనే అగ్రవర్ణాలు చేసే కుట్రలు, కుతంత్రాలు తగ్గుతాయన్నారు. బీసీలు రాజ్యాధికారంలోకి రావడానికి తాను కృషి చేస్తానన్నారు. బీసీల కోసం రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలలో ఐక్యత లేకపోవడం వల్లనే 4 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజ్యమేలుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ బాగయ్య, బీసీ రాజ్యాధికార సమితి మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తుల కవిత, ఉపాధ్యక్షురాలు హైమావతి, కార్యదర్శి మంజులు, నాయకులు డి.కొమురయ్య, కుమారస్వామి యాదవ్, యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్, ప్రధాన కార్యదర్శి అనిల్, నగర అధ్యక్షురాలు పద్మావతిపాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న దాసు సురేష్, పక్కన ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

అన్నం పరబ్రహ్మ స్వరూపం.. సమాచారమిస్తే పేదలకు పంపిణీ చేస్తాం

- రాబిన్ హుడ్ సర్వీస్

దుండిగల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): నగరంలో ఎక్కడ శుభకార్యాలు జరిగినా అక్కడ మిగిలిపోయిన భోజనం పారవేయకుండా మాకు సమాచారం అందిస్తే టీమ్ ఆ ప్రాంతానికి వెళ్లి, మిగిలిపోయిన భోజనాన్ని తీసుకొని నగరంలో పలు ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు అందజేస్తామని రాబిన్‌హుడ్ సర్వీస్ సభ్యులు కిరణ్, బ్రహ్మచారి, రమేష్ అన్నారు. ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలో జరిగిన పెద్దలసభకు సభ్యులు వచ్చినప్పుడు వారిని ఆంధ్రజ్యోతి పలుకరించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిగిలిపోయిన అన్నం, కూరలు ఉన్నాయన్న సమాచారం అందిస్తే మేము వచ్చి తీసుకువెళతామన్నారు. మాకు హైదరాబాద్‌లో 16 చాప్టర్స్ ఉన్నాయి. అక్కడ వాటిని డెలివరికీ ఇస్తామన్నారు. ఇలాంటి చాప్టర్లు ఇప్పటివరకు 4 వందల పట్టణాల్లో ఉన్నాయన్నారు. తామంతా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నామని, మాతో పాటు ఇతరత్రా ఉద్యోగాలు చేస్తూ సామాజిక సేవలు అందించేవారు కూడా రాబిన్ హుడ్ సర్వీస్‌లో భాగస్తులుగా ఉన్నారన్నారు. రాబిన్‌హుడ్ సర్వీస్‌కి రాత్రి 9 గంటలలోపు తమకు సమాచారం అందిస్తే, అవతలవారు భోజనాలు చేయకముందే వారికి చేరవేస్తామని చెప్పారు.



పెద్దల జాతరలో రాబిన్ హుడ్ సర్వీస్ సభ్యులు